**SET-4**

**Series JMS**

**Code No. 11**

Roll No. | | | | | | | |

Candidates must write the Code on the title page of the answer-book.

- ఈ ప్రశ్నా పత్రంలో అచ్చు వేసిన **11** పుటలు ఉన్నాయో లేదో చూడండి.
- విద్యార్థి ప్రశ్నా పత్రంలో కుడివైపు ఇచ్చిన కోడ్ సంఖ్యను సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో ఉండాలి.
- **17** ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి.
- **సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్నావళి పత్రంలోని వరుసంఖ్యను రాయండి.**
- ఈ ప్రశ్నావళి పత్రాన్ని చదవడానికి 15 నిమిషాలు కేటాయించడం జరిగింది. ప్రశ్నావళి పత్రాన్ని ఉదయం 10.15 ని యివ్వబడుతుంది. 10.15 నుండి 10.30 వరకు విద్యార్థులు ప్రశ్నావళి పత్రాన్ని మాత్రమే చూడాలి. ఈ కాలంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు.
- Please check that this question paper contains **11** printed pages.
- Code number given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- Please check that this question paper contains **17** questions.
- **Please write down the Serial Number of the question before attempting it.**
- 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the students will read the question paper only and will not write any answer on the answer-book during this period.

# తెలుగు

# TELUGU

*సమయం : 3 గంటలు* | *మొత్తం మార్కులు : 80*

*Time allowed : 3 hours* | *Maximum Marks : 80*

## విభాగం - ఎ

**1.** క్రింది గద్యాంశం చదివి దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి : *5×2=10*

వర్ధమాన నగరంలో 'దంతిలుడు' అనే ధనవంతుడైన వ్యాపారి ఉండేవాడు. తనవివాహ సందర్భంగా పెద్ద విందు ఏర్పాటు చేసి 'దురంధరుడు' అనే రాజుగారిని, ఆయన మంత్రిని ఆహ్వానించాడు. అయితే కారణాంతరాల మూలానరాజు గారుగాని ఆయన మంత్రి 'ధనుంజయుడు' గాని రాలేక పోయారు. కాగా రాజుగారిగదులు శుభ్రంచేసే 'గోరంభుడు' అనే పనివాడు రాజుగారికి కేటాయించిన వరుసలో కూర్చున్నాడు. దానిని గమనించిన దంతిలుడు తన పనివాళ్ళ చేత గోరంభుని బంయటకు గెంటించాడు.

అలా అవమానం పొందిన గోరంభుడు, నేను బీదవాడిని దంతిలుని హోదాకు సరిపడ నందుననే బయటకు గెంటించాడు. అయినా యిప్పుడు నేను దంతిలునకు సరైన గుణపాఠంచెప్పే రోజు కోసం ఎదురు చూడటం తప్ప యేమి చేయగలను ? అని అనుకున్నాడే తప్ప తానుచేసిన పొరపాటును తెలుసుకోలేకపోయాడు. దంతిలుడు కూడా ఆవిషయాన్ని అంతటితో మర్చిపోయాడు.

సమయం కోసం వేచియున్న గోరంభుడు, ఒక రోజు రాజుగారు నిద్రిస్తున్న పడక గదిని ఎప్పటి వలెనే ఊడుస్తు, రాజుగారు కొంతమెలుకువగా ఉన్నారనిగమనించి, ఆయనకు విన పడేట్లుగా ఈ మధ్య దంతిలునికి రాణివాసం రాకపోకలు ఎకువైనవి. ఎందుకో ? ఏమిటో ? పాపం రాణిగారి అవస్థ చూడలేకపోతున్నాము అని రాజుగారికి వినపడె లాగోణిగాడు.

అదివిన్న రాజుగారు డిగ్గున లేచి గోరంభా ! యిటురా ! ఏదో రాణివాసం అంటున్నావు. ఏమిటది ? అని ప్రశ్నించాడు. తొటు పాటునటించి గోరంభుడు తప్పై పోయింది ప్రభూ ? రాత్రి కొద్దిగా ఆలశ్యంగా పదు కోవడంమూలాన ఏదో పలవరించి నట్లున్నాను అని తప్పకున్నాడు. రాజుగారిలో అనుమాన బీజాలు పడి దంతిలుని అంత:పురంరాకపోకలు, వెంటనే కట్టుదిట్టంచేశాడు. దంతిలునికి ఎన్నోసంవత్సరాలుగా అక్కడికిరావడం, అంత:పురంలో ఉండే వారికి కావలసిన వస్తువులను అడిగి తెలుసుకొనిసరఫరా చేయడం తనవృత్తిలో భాగంగా అలవాటు. అందరిలో ఎంతో మర్యాదగా మసలేవాడు. అయితేయిప్పుడు యిలా ఎందుకు అయిందో అర్థంకాలేదు. అతని వర్తక వ్యాపారాలు బాగా స్తంభించి ఎంతో నష్టంవచ్చే పరిస్థితివచ్చింది. ఒక రోజు రాజభటులు దంతిలుని అంత:పురం దగ్గర అడ్డగిస్తుండగా గోరంభుడు పక్కనే ఉండి వెటకారంగా అయ్యో దంతిలుని ఏమీ అనకండి రాజుగారి ముఖ్య స్నేహితుడు. ఆయనతో సమానంగా విందు వినోదాలలో పాల్గొ నేవాడు. మనమెంత ? ఆయనకు కోపంవస్తే మనమీద రాజుగారికి చెప్పి, మన ఉద్యోగాలు తీసి వేయించగలరు అని అన్నాడు.

అది వినిన దంతిలునకు వెను కటి సంఘటన గుర్తుకువచ్చి, గోరంభుని పాత్ర ఉండి ఉంటుందని పసిగట్టి వాడిని ప్రత్యేకంగా తనయింటికి పిలిపించి, మంచి భోజనం పెట్టి, ఖరీదైన వస్త్రాలు బహుమతిగాయిచ్చాడు. వస్తూ పోతూ ఉండమనిచెప్పాడు. ఈ సత్కారంతో గోరంభుడు తృప్తిచెంది నేనుమీసమస్యను చక్క బెడతానని దంతిలునికి చెప్పి, వెళ్ళిపోయాడు. గోరంభుడు దంతిలునకు మాట యిచ్చినట్లుగానే మరో రోజు రాజుగారు నిద్ర నుండి మేలుకునే సమయంలో ఆగది శుభ్రం చేస్తూ ఈ రాజుగారు తింగరవాడు లాగా ఉన్నాడు. మరుగు దొడ్లో దోసకాయలుతింటున్నాడు, అంటూ ఎవేవో అసందర్భ ప్రేలాపనలు చేయ మొదలు పెట్టాడు. వెంటనే నిద్ర మత్తు వదిలిన రాజుగారు, ఏమిరా చెత్త, చెత్తగా వాగుతున్నావు. నేనెప్పుడైనా అలాచెయ్యడం చూశావా ? అని గద్దించాడు. అప్పుడు కూడా గోరంభుడు వెనుకటిలాగానే తొత్రుపాటు పడుతూ ఓ రాజా నేను ఏమి మాట్లాడేనో నాకుతెలీదు. నిద్రలేకుండా రాత్రి అంతాజూద శాలలో గడిసినందున ఏదో మాట్లాడాను అనిబదులిచ్చాడు. ఈ మాటలువిన్న రాజుగారు తనుచేసిన పనికి తానే బింతించి దంతిలునితో గల స్నేహబందాన్ని తెలుసుకున్నాడు.

**ప్రశ్నలు :**

(i) రాణివాస ప్రవేశాన్ని కట్టుదిట్టం చేయడానికి కారకుడు.

(అ) దంతిలుడు

(ఆ) గోరంభుడు

(ఇ) ధనుంజయుడు

(ఈ) దురంధరుడు

(ii) రాణివాస ప్రవేశాన్ని కట్టు దిట్టం చేసిందెవరు ?

(అ) వ్యాపారి

(ఆ) పనివాడు

(ఇ) రాజు

(ఈ) మంత్రి

(iii) దంతిలునకు గుణపాఠం చెప్పడానికి గల కారణం

(అ) గోరంభుని వెలివేయడం

(ఆ) రాజు దురంధరుడు రాకపోవడం

(ఇ) రాణి వాస ప్రవేశాన్ని కట్టుదిట్టం చేయడం

(ఈ) గోరంభుని సత్కరించడం కోసం

(iv) దంతిలుడు గోరంభునకు సత్కారంచేయడానికి గల కారణం ?

(అ) తిరిగి రాణివాస ప్రవేశం పొందడం కోసం

(ఆ) రాజుగారి గుర్తింపును పొందడం కోసం

(ఇ) గోరంభుని మెప్పును పొందడం కోసం

(ఈ) రాజు, మంత్రుల మధ్య సత్సంబంధాలు నెలకొల్పడం కోసం

(v) దంతిలుడు ఖరీదైన వస్త్రాలను, బహు మతులను యిచ్చి ఎవరిని సత్కరించాడు

(అ) గోరంభుడు

(ఆ) దురంధరుడు

(ఇ) దంతిలుడు

(ఈ) ధనుంజయుడు

## విభాగం – బి

**2.** క్రింద సూచించిన విధంగా, పేరు, చిరునామాలతో విషయాన్ని వివరిస్తూ లేఖ రాయండి : *1×5=5*

మీ ప్రాంతంలో పెను తుఫాను మూలంగా ఏర్పడ్డ బీభత్సాన్ని, నష్టాన్ని తెలియజేస్తూనష్ట పరిహారాన్ని ఇవ్వ వలసిందని తెలియ జేస్తూ ముఖ్య మంత్రికి లేఖను రాయండి.

**3.** ఈ కింది వానిలో ఏదైనా **ఒక** అంశాన్ని గురించి సుమారు (200) రెండు వందల పదాల్లో వ్యాసం రాయండి : *1×8=8*

(i) హరిత విప్లవం

(ii) మాతృ భాషా పరిరక్షణ

(iii) రాజకీయాల్లో విద్యార్థుల పాత్ర

(iv) పెద్దనోట్ల రద్దు – లాభ నష్టాలు

## విభాగం – సి

**4.** ఈ కింది పద్యపాదానికి గణవిభజన చేసి క్రింది ప్రశ్నలకు సరైన సమాధానాలను గుర్తించండి : *4×1=4*

శ్రీయనగౌరినాబరగు బెల్వకు చిత్తము పల్ల వింపగా

(i) పై పద్య పాదం ఏ ఛందానికి సంబంధించింది ?

(అ) ఉత్పలమాల

(ఆ) ఆటవెలది

(ఇ) కందం

(ఈ) తేటగతి

(ii) ఈ పద్యంలో గల 'భ' గణాలు ఎన్ని ?

(అ) 1

(ఆ) 3

(ఇ) 4

(ఈ) 2

(iii) ఈ పద్యపాదంలోని ఆరవ గణం

(అ) భగణం

(ఆ) దగణం

(ఇ) నగణం

(ఈ) రగణం

(iv) ఈ పద్యపాదంలో గల గణాల సంఖ్య

(అ) 5

(ఆ) 6

(ఇ) 7

(ఈ) 8

**5.** క్రింది ప్రశ్నలకు దిగువ ఇచ్చిన సమాధానాల్లో సరియైనది ఎన్నుకొని రాయండి : *2×1=2*

(i) విశేషాన్ని సామాన్యంలోగాని సామాన్యాన్ని విశేషం తో గాని సమర్థించడం

(అ) రూపకాలంకారం

(ఆ) అర్థాంతరన్యాసాలంకారం

(ఇ) ఆతిశయోక్తి అలంకారం

(ఈ) ఉపమానాలంకారం

(ii) శ్లేషాలంకారానికి ఉదాహరణ

(అ) మిమ్ముమాధవుడు రక్షించుగాక

(ఆ) 'కోపాగ్ని'

(ఇ) సీతమోము చంద్రబింబంవలె అందంగా ఉన్నది

(ఈ) ఆనగరంలో మేడలు ఆకాశాన్ని తాకు తున్నాయి

**6.** కింది ప్రశ్నలకు అడిగిన విధంగా సరైన సమాధానాలను గుర్తించి రాయండి : *4×1=4*

(i) వాఙ్మయం అనేపదాన్ని విడదీయగా

(అ) వాక్కు + మయం

(ఆ) వాక్ + మయం

(ఇ) వఙ్ + మయం

(ఈ) వాఙ్మ + యం

(ii) యణాదేశ సంధికి ఉదాహరణ

(అ) ప్రత్యక్షం

(ఆ) విద్యార్థి

(ఇ) కార్యాచరణ

(ఈ) వ్యాకరణం

(iii) ‘ఆమ్రేడితం పరమైనప్పుడు విభక్తిలో పంబహుళం’ ఈ సూత్రానికి ఉదాహరణ

(అ) మొట్టమొదట

(ఆ) నానాడు, నాడునాడు

(ఇ) కొట్టు కొట్టడు, కొట్టుడు కొట్టడు

(ఈ) తుత్తినియలు

(iv) త్రికాలు అనగా

(అ) ఆ, ఈ, ఏ, అనే సర్వనామాలు

(ఆ) ఆ, ఈ, ఎ అనే సర్వనామాలు

(ఇ) అ, ఇ, ఎ, అనే సర్వనామాలు

(ఈ) ఆ, ఇ, ఏ అనే సర్వనామాలు

**7.** కింది ప్రశ్నలకు దిగువ ఇచ్చిన సమాధానాల్లో సరైన దానిని ఎన్ను కొనిరాయండి : *2×1=2*

(i) కర్మధారయ సమాసంలోని మొదటి పదం సంఖ్యా వాచక విశేషణంగా ఉంటే అది

(అ) ద్వంద్వ సమాసం

(ఆ) బహువ్రీహి సమాసం

(ఇ) ద్విగు సమాసం

(ఈ) కర్మ ధారయ సమాసం

(ii) ‘దొంగ భయం’ అనేది ఏ సమాసానికి ఉదాహరణ :

(అ) తృతీయా తత్పురుష సమాసం

(ఆ) పంచమీ తత్పురుష సమాసం

(ఇ) ఉపమానోత్తర కర్మ ధారయ సమాసం

(ఈ) సప్తమీ తత్పురుష సమాసం

**8.** కింది జాతీయాల్లో **రెండింటికి** అర్థంరాసి సొంతవాక్యాలో ప్రయోగించండి : *2×2=4*

(i) గుండెలు బరువెక్కడం

(ii) నీరుకారిపోవడం

(iii) కనువిప్పు

(iv) చెప్పులో రాయి

**9.** కింది వాటిల్లో **రెండు** సామెతలకు అర్థాలు రాయండి : *2×1=2*

(i) అత్తకొట్టిన కుండ అడుగోటికుండ కోదలు కొట్టిన కుండ కొత్తకుండ

(ii) హనుమంతుని ముందు కుప్పిగంతులు

(iii) చల్లకువచ్చిముంతదాచినట్లు

(iv) బోడిగుండుపై తాటికాయ పడ్డట్లు

**10.** క్రింది పదాలకు దిగువ ఇచ్చిన వాటిలో సరైన పర్యాయపదాలను ఎన్నుకొని రాయండి : *2×1=2*

(i) ఆదేశం

(అ) ఉత్తరువు, నిర్దేశం

(ఆ) ఉత్తరువు, విజ్ఞానం

(ఇ) నిర్దేశం, నిరుపయానం

(ఈ) ఉత్తరువు, ఉద్దేశం

(ii) చక్షువు

(అ) నేత్రము, పత్రము

(ఆ) నేత్రము, నయనము

(ఇ) నేత్రము, నైవేద్యము

(ఈ) అక్షి, ఆన

## విభాగం – డి

**11.** కింది వానిలో ఏదైన **ఒక** ప్రశ్నకు సమాధానం రాయండి : *1×4=4*

(i) కొత్త పరిచయాలు కలిగే కొద్ది సాతపరిచయాలు అడుగునపడిపోతూ ఉంటాయి.

(ii) దానిమెడ ప్రాంతం సూర్యకాంతిలో ఇంద్రధనుస్సు వర్ణాల గొలుసులా శోభిల్లసాగింది.

**12.** కింది ప్రశ్నల్లో **ఒక** ప్రశ్నకు క్లుప్తంగా సమాధానం రాయండి : *1×2=2*

(i) అమరావతి సాంస్కృతిక వైభవాన్ని సంక్షిప్తీకరించిరాయండి.

(ii) శిశువుల పెంపకంలో పక్షులకు మానవలకు మధ్య గల సామ్యాలను తెలియజేయండి.

**13.** కింది వానిలో **రెండింటికి** సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి : *2×3=6*

(i) శిల్పులు దీర్ఘచదరపు శిలా ఫలకాల మీద తథా గతుని
జీవిత ఘట్టాలను చక్కగాచెక్కారు

(ii) దుకాణం మీదికి తీసుకువెళ్ళి మార్చాలి.

(iii) ప్రతివాళ్ళూ ప్రశ్నించారుచరిత్ర సాగినక్రమాన్ని
ప్రతివాళ్ళు ప్రయత్నించారు చరిత్రను మార్చడానికి

(iv) అలా ఆనిరాశా భరితమైన నాటకం ఓపావుగంటదాకా కొనసాగింది.

**14.** కింది పద్యాలలో **ఒక** దానికి ప్రతిపదార్థం రాయండి : *1×7=7*

(i) స్థిర తర ధర్మవర్తనఁబ్రసిద్ధికినెక్కినవానినొక్క ము
ష్కరుడతి నీచవాక్యములఁగాదని పల్కిన నమ్మ హాత్ముడున్
గొడుత వహింపడయ్యెదనకుంలిత పూర్ణసుధాపమొధిలో
న రుగుచుఁగాకిరెట్టయిడి నందుననేమి కొఱంత భాస్కరా

(ii) అనవురు నల్లనన్వి కమలాసన యిట్లను లెస్సగాక, యో
మునివర నీవు శిష్యగణముంగాని చయ్యన రమ్ము విశ్వనా
ధుని కృపపేర్మినెంద అతిథుల్ చనుదెంచినcగామధీనువుం
బనిగొనునట్లు పెట్టెడు నపారములైన యభీప్సితాన్నముల్

**15.** కింది వానిలో **ఒక** ప్రశ్నకు జవాబు రాయండి : *4×1=4*

(i) ఎఱ్ఱన రచనాశైలిని వ్యక్తీకరించండి.

(ii) సజ్జనలక్షణాలను పేర్కొనండి.

**16.** కింది వానిలో **రెండింటికి** సందర్భసహిత వ్యాఖ్యాలు రాయండి : *2×3=6*

(i) హైందవ భూమి నీపగిది దుశ్చారిత్రముల్ సాగునే

(ii) కరవటంబన జగదండ ఖండమమరె

(iii) మంత్రాలతో చింతకాయలు రాలనప్పుడు పద్య సంత్రాసంతోచింతలు పారిపోతాయా

(iv) బంతి సాగించె భుక్తిశాలాంతరమున

**17.** కింది వానిలో **రెండు** ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి : *2×4=8*

(i) శ్రీరాముని పరిపాలనా విధానాన్ని విశ్లేషించండి.

(ii) 'సీతాపహరణ' ఎలాజరిగిందో వివరించండి.

(iii) రామాయణ ప్రాశస్త్యాన్ని గురించి వశదీకరించండి.

(iv) కైక, మంథర పాత్రలను తులనాత్మకంగా పరిశీలించండి.